అయోధ్య రామయ్య అక్షింతలతో ఊరేగింపు

తిమ్మాజిపేటలో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

తిమ్మాజిపేట, జనవరి 3 : శ్రీరామ జన్మస్థలం అయోధ్య నుంచి వచ్చిన పవిత్ర అక్షింతల కలశాలకు మండల కేంద్రంలో బుధవారం ఘన స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా గ్రామస్థులు శివరామ ఆంజనేయస్వామి ఆలయం నుంచి భజనల సంకీర్తణల మధ్య ఊరే గించి ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం మండలంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆలయ కమిటీలకు అక్షింతలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు దాచేపల్లి వేణుగోపాల్,భక్తులు పాల్గొన్నారు..

బల్మూరులో..

బల్మూరు,జనవరి 3: మండలంలోని అనంతవరం గ్రామంలో బుధవారం అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి గ్రామంలో భజన సంకీర్తణల మధ్య ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సహదేవ్, భజనమండలి సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

రీజినల్ స్థాయి ఇగ్నైట్ ఫెస్టివల్ ప్రారంభం

కల్వకుర్తి, జనవరి 3 : పట్టణంలోని తెలంగాణ గిరిజన గురులకు బాలికల పాఠశాల/ కళాశాలలో బుధవారం ఉమ్మడి జిల్లా స్థాయి రీజినల్ ఇగ్నైట్ ఫెస్టివల్ ప్రారంభమైంది. ఫెస్టి వల్‌లో ఉమ్మడి జిల్లాలోని 9 గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు 630 మంది హాజర య్యారు. ఇగ్నైట్ ఫెస్టివల్‌లో వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్, పాటల పోటీలు, డ్యాన్స్‌లు తది తర పోటీలను నిర్వహిస్తున్నారు. విజేతలుగా నిలిచిన వారు రాష్ట్రస్థాయి ఇగ్నైట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు బంధు సాయమేదీ.. ?

వెల్దండ జనవరి 3 : కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9న ఇస్తానన్న రైతుబంధు సాయం ఏమైనట్లు అని చెర్కూర్ ఉప సర్పంచ్, బీఆర్ఎస్ నేత నర్సింహా ముదిరాజు ప్రశ్నించారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతాంగాన్ని మోసగిస్తుంద న్నారు. సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి సీఎం ఆయ్యాక రైతులను మార్చారన్నారు. వెంటనే రైతుబంధు సాయం అందించి రైతులు ఆదుకోవాలన్నారు.

వైభవంగా రుస్తుం అలీషా గంధోత్సవం

దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

బిజినపల్లి, జనవరి 3: మండలంలోని వట్టెం గ్రామంలోని హజ్రత్ సయ్యద్ రుస్తుం అలీషా ఉర్సును పురస్కరించుకొని మంగళవారం రాత్రి గంధోత్సవం వైభవంగా నిర్వహిం చారు. దర్గా నిర్వాహకులు ఖజా మహమ్మద్ అమీర్ అలీ నివాసం నుంచి గందాన్ని ఊరే గింపుగా దర్గా వద్ద తెచ్చి ఫాతిహాతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. బుధ వారం ఉదయం ఖురాన్ పఠణంతోపాటు, అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉర్సుకు ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

రోడ్డు నిబంధనలు పాటించకుంటే చర్యలు

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రవిగౌడ్

చారకొండ, జనవరి 3 : వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని ఎస్సై రవిగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లా డుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు లేకుండా నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎక్కువగా నెంబర్ ప్లేట్లు లేని బైక్‌లను దొంగత నాలు వాడుతున్నారని, బైక్‌లకు నెంబర్ ప్లేట్లు తప్పకుండా ఉండాలన్నారు. బుధవారం స్పెషల్ డ్రైవ్‌లో 60 బైక్‌లకు పోలీస్‌స్టేషన్‌కు తరలించి పత్రాలు, నెంబర్ ప్లేట్లు సరిగా లేని బైక్‌కు చలాన్లు విధించారు. తనిఖీలో హెచ్‌పీసీలు వెంకట్‌రెడ్డి, నాగయ్య, పీసీలు ఉన్నారు.

అడ్వకేట్ జనరల్‌కు సన్మానం

కొల్లాపూర్, జనవరి 3 : ప్రభుత్వం అడ్వకేట్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టిన ఏ.సుదర్శ న్‌రెడ్డిని కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ప్లీడర్ డీ.ఎల్.పాండు బుధవారం హైకో ర్టులోని అడ్వకేట్ జనరల్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS

★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

PLOT FOR SALE

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

సావిత్రీబాయి ఆశయాలను కొనసాగిద్దాం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- ఘనంగా సావిత్రీబాయి జయంతి

అచ్చంపేట, జనవరి 3: నిమ్నవర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసి, మహిళా విద్యాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన సామాజిక కార్యకర్త, భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలేను అందరూ స్ఫూర్తిగా తీసుకో వాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. బుధ వారం పట్టణంలోని టీచర్స్‌కాలనీలోని ఆయన నివాసగృహంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించి ఆమె చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కేటీ తిర్పతయ్య, అమీనొద్దీన్, సర్పంచ్ లోక్యానాయక్, జెడ్పీటీ సీ రాంబాబు, కౌన్సిలర్ రమేశ్, కుతుబ్‌ద్దీన్, రాజేశ్వర్‌రెడ్డి, విండో చైర్మన్ నర్సయ్య, సతీ శ్, తిర్పతయ్య, వెంకటయ్య, సర్పంచ్ శ్రీరాంనా యక్‌తోపాల్గొన్నారు.

ఆదర్శంగా తీసుకోవాలి : ఎస్పీ

నాగర్‌కర్నూల్, జనవరి 3: సావిత్రిబాయిని మహిళలు, యువతులు స్ఫూర్తిగా తీసు కోవాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ది హోప్ ఆర్గనైజేషన్ ఫౌండర్ శ్రీవిద్య గౌడ్ అన్నారు. బుధవారం సాయంత్రం ఆర్గనైజేషన్ ఆధ్వ ర్యంలో స్థానిక జూనియర్ కళా శాలలో సావిత్రీబాయి జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు.కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ఏడు కొండలు, అధ్యాపకులు నర్సింహులు, అర విందాచారి, శ్రీధర్‌గౌడ్, నాగశేషు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, జనవరి 3 : సావిత్రీబాయి పూలే జయంతిని భారత జాగృతి, బీసీ సబ్‌ప్లాన్ ఆధ్వర్యంలో బుధవారం వేరువేరుగా నిర్వ హించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భారత జాగృతి జిల్లా అధ్యక్షురాలు పావని, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గణేశ్, ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, జనవరి 3 : విద్యావ్యా ప్తికి సావిత్రిబాయి పూలే చేసిన కృషి ఎనలేని దని ఆమె ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు అన్నారు. బుధవా రం మండలంలోని మార్చాల, తర్నికల్, ర ఘుపతిపేటలో యువజన సంఘాల ఆధ్వ ర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, జనవరి 3 : పట్టణంలో ని ఐసీడీఎస్ కార్యాలయంలో బుధవారం సూపర్‌వైజర్ విజయమణెమ్మ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్య క్రమంలో రజిత, నీలవేణి పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జనవరి 3: సావిత్రీబాయి పూ లే ఆశయాలను కొనసాగిద్దామని ప్రజాసం ఘాల నాయకులు పిలుపునిచ్చారు. మాలల చైతన్యసమితి రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ రాం దాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్ర మంలో ఎర్రశ్రీను, ఆవుటరాజశే ఖర్, పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు జన వరి 3: మండల కేంద్రంలో లిటిల్‌సోల్జర్స్ యూత్ ఆధ్వ ర్యంలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూడలిలో అమె చిత్ర పటా నికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆది సోమనాథ్, ఆదిలాలయ్య, పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, జనవరి 3: మండలంలోని గం గారం, పాలెం గ్రామాల్లోని పాఠశాలలో సావి త్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్ఎం శ్రీధర్ పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట,జనవరి 3 : మండలం కేం దంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో డీఈవో గోవిందరాజులు, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీవో కరుణశ్రీ, ఎంపీ టీసీ లీలావతి, ఎంఈవో శ్రీనివాసులు, జీహె చ్ఎం సత్యనారాయణశెట్టి పాల్గొన్నారు.

కొల్లాపూర్ మండలంలో..

కొల్లాపూర్, జనవరి 3: రాష్ట్ర రాజధానిలో ని కోఠి ఉమెన్స్ యూ నివర్సిటీకి సావిత్రీబా యి పూలే పేరు పెట్టాలని బీఆర్ ఎస్వీ జిల్లా నా యకుడు డి.శేఖర్ బుధవారం ప్రకటనలో పే ర్కొన్నారు.

వంగూరులో

వంగూరు, జనవరి 3 : సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మం డల కేంద్రంలోని కేజీబీవీలో పూలే చిత్రపటా నికి జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డితో పూలమాలలు వేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిరణ్మయి, ఎంఈవో శంకర్‌నాయక్ తదితరులు పాల్గొ న్నారు.

నాగర్‌కర్నూల్‌లో..

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 3 : జిల్లా కేం ద్రంలోని సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎస్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో, విశ్రాంతఉద్యోగుల ఆధ్వర్యం లో సావిత్రీబాయి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో కాశన్న, శివకుమార్, కృష్ణ, అనసూయ పాల్గొన్నారు.

తాడూరులో..

తాడూరు, జనవరి 3 : మండల కేంద్రం లోని ఎంపీపీఎస్ పాఠశాల, అదేవిధంగా మండలంలోని సిర్సవాడ, పాపగల్, భలాన్ పల్లి, మేడిపూర్, ఇంద్రకల్, గోవిందాయిపల్లి, ఎట్టిదర్‌పల్లి పాఠశాలల్లో సావిత్రీబాయిపూలే జయంతిని నిర్వహించారు.

తెలకపల్లిలో..

తెలకపల్లి, జనవరి 3 : మండలంలోని పాఠశాలల్లో బుధవారం సావిత్రీబాయిపూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వే సి నివాళులర్పించారు. విద్యావనరుల భవ నంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈ వో చంద్రుడు, రాజమహేందర్‌రెడ్డి, ప్రిన్సిపా ల్ ప్రకాశ్‌రెడ్డి, పాల్గొన్నారు

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 3: మండల కేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో సావి త్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు కురుమూర్తి పూల మాల వేసి నివాళులర్పించారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, జనవరి3 : మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రీ బాయి పూలే జయంతి ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా గ్రంథాలయం సమీ పంలో ఏర్పాటు చేసిన ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో సులిగిరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటరూరల్, జనవరి 3: మండలం లోని నడింపల్లి కస్తూర్బా పాఠశాలలో, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, ఎంఈవో, ఎంపీడీవో కార్యాలయాల్లో సావిత్రీబాయి జయంతి నిర్వ హించారు. ఆమె చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈవో రామరావు, ఎంపీడీవో మధుసూ దన్ గౌడ్ పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, డిసెంబర్3: మండలం లోని గువ్వలోనిపల్లిలో బుధవారం సావిత్రీ భాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు చైతన్య, శ్రీలత పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, జనవరి 3: మండలంలోని లింగాల ఉన్నత పాఠశాల, అంబట్‌పల్లి గ్రామ లో సావిత్రీబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం శేఖర్, ఉపాధ్యాయులు అరవింద్, వెంకట్ రాజు, శంకరయ్య, బంగారయ్య పాల్గొన్నారు.

సావిత్రిబాయి చిత్రపటానికి పూలమావేస్తున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

నాగర్‌కర్నూల్‌లో సావిత్రీబాయికి చిత్రానికి నివాళి అర్పిస్తున్న ఎస్పీ



తాడూరు కేజీబీవీలో పూలమాల వేస్తున్న జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ : భలాన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో సావిత్రీబాయి జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

వేపూర్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న వైస్ ఎంపీపీ

కల్వకుర్తి రూరల్, జనవరి 3 : మండలం లోని లింగసానిపల్లి వేపూర్ గ్రామాల్లో బుధ వారంం ప్రజాపాలన ఆరుగ్యారెంటీల సంబం ధించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగింది. వేపూర్‌లో వైస్ఎంపీపీ గోవర్ధన్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించగా లింగసానిపల్లిలో సర్పంచ్ జంగయ్యలు హాజరై స్వీకరించారు.

వెల్దండలో..

వెల్దండ జనవరి 3 : ప్రభుత్వం పథకాలను ప్రజలు సదియోగపర్చుకోవాలని రాచూర్ సర్పంచ్ జయమ్మ, కుప్పగండ్ల సర్పంచ్ మట్ట శారదమ్మ అన్నారు. బుధవారం రాచూర్ , కుప్పగండ్లలో ప్రజాపాలనలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తాసీల్దార్ రవికు మార్, ఆర్ఐ శైలజా, సూపరింటెండెంట్ మోహన్‌లాల్, ఉన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జనవరి 3 : మండలంలో ప్రజాపాలన గ్రామ సభలు కొనసాగుతున్నా యి. బుధవారం అప్పాజిపల్లి, బావాజీపల్లి, చంద్రాయన్‌పల్లితండా, పుల్లగిరిలో సభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. ఆయా గ్రామాల్లో 1166 దరఖాస్తులు వచ్చి నట్లు ఎంపీడీవో కరుణశ్రీ తెలిపారు.

కొల్లాపూర్‌లో...

కొల్లాపూర్, జనవరి 3: మండలంలోని ముక్కిడిగుండంలో బుధవారం సర్పంచ్ దశ రథ్‌నాయక్ అధ్యక్షతన ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో చెన్నమ్మ పాల్గొని దరఖాస్తులను స్వీకరిం చారు. ఆలాగే నార్లాపూర్‌లో సర్పంచ్ చిట్టెమ్మ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు ఎంపీ వో మనోహర్ దరఖాస్తులను స్వీకరించారు.

తాడూరులో..

తాడూరు, జనవరి 3 : మండలంలోని పాపగల్, గోవిందాయిపల్లి తదితర గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వ హించినట్లు ఎంపీడీవో గంగమోహన్ తెలి పారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీక రించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పం చులు రామలక్ష్మమ్మ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 3: మండలంలోని చిన్నకొత్తపల్లి, చిన్నకారుపాముల, జొన్నలబొ గుడ గ్రామాల్లో బుధవారం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీ గౌరమ్మ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిం చారు. కార్యక్రమంలో సర్పంచులు బచ్చన్న, శ్రీనివాస్‌రెడ్డి, విండో చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీటీసీ కొండలయ్య, ఎంపీడీవో కృష్ణయ్య ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అచ్చంపేట మండలంలో

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 3 : రంగా పూర్,బ్రహ్మణపల్లి, జోగ్యాతండా, దేవులతం డా, అక్కారం,బక్కలింగయ్యపల్లి గ్రామా ల్లో గ్రామసభలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో మధుసూదన్‌గౌడ్, తాసీల్దార్ పాండునాయక్, ఎంపీవో వెంకటయ్య ఆధ్వ ర్యంలో దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్ర మంలో సర్పంచ్ లోక్యానాయక్ పాల్గొన్నారు.

బల్మూరులో..

బల్మూరు, జనవరి 3: మండలంలోని చెన్నారం, లక్ష్మిపల్లి, మహదేవపూర్, తోడెల గడ్డ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీక రించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీని వాస్‌రెడ్డి, ఎంపీడీవో దేవన్న, తాసీల్దార్ సలీ మొద్దీన్, ఎంపీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, డిసెంబర్ 3: మండలం లోని దాసర్లపల్లిలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మ ణ్‌రావు పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీధ ర్‌జీ,విద్యుత్‌శాఖఏఈ అమర్‌సింగ్,సర్పంచ్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

పాలు, పెరుగు తయారీ కేంద్రం పనుల పరిశీలన

పెద్దకొత్తపల్లి, జనవరి 3: మండలంలోని పెద్దకార్పాముల సమీపంలో రూర్బన్ మిషన్ పథకం ద్వారా రూ. 2 కోట్ల వ్యయంతో చేపడుతున్న పాలు, పెరుగు తయారీ కేంద్రం పను లను బుధవారం డీఆర్‌డీవో పీడీ నర్సింగరావు, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్ బుధవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు పనులు నాణ్యతగా చేపట్టడంలేదని కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పనులను పరిశీలించి కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని కోరారు. వారి వెంట గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ విష్ణు, ఎంపీడీవో కృష్ణయ్య, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

కనీస సామర్థ్యాల సాధనపై దృష్టి పెట్టాలి

బిజినపల్లి మండలం పాలెం గ్రామం జనవరి 3: విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల సాధనపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా మానిటరింగ్ అధికారి షర్ఫొద్దీన్ సూచిం చారు. బుధవారం బిజినపల్లి మండలం పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నాణ్య మైన విద్య అందించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడాలని సూచించారు. కార్యక్ర మంలో హెచ్ఎం వెంకటేశ్వర్లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మల్లేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాలను తెరవాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 3 : జిల్లాలో ఆధార్ కేంద్రాలను తెరవాలంటూ బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ జిల్లాలో కేవలం 16 కేంద్రాలు మాత్రమే పని చేస్తున్నాయని, వివిధ కారణాలతో అనేక ఆధార్ కేంద్రాలను మూసి వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీనిధి సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

మంత్రికి వినతి ఇస్తున్న ఉద్యోగులు

నాగర్‌కర్నూల్, జనవరి 3: మహిళా స మాఖ్యలో భాగస్వామ్య సంస్థ స్త్రీనిధిలో పని చేస్తున్న సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా స్త్రీనిధి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అ సోసియేషన్ నాయకులు బుధవారం పంచా యతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మం త్రి ధనసరి అనసూయ(సీతక్క)ను కలిసి విన తి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ వేల కోట్ల అవుట్‌స్టాండింగ్ కలిగి ఉన్న స్త్రీనిధి సంస్థలో సిబ్బంది చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నారని, కనీస సౌకర్యాలు లేక మహిళా సిబ్బంది విధుల్లో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంత్రి స్పందిస్తూ సిబ్బంది సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని స్త్రీనిధి సంస్థ కార్యకలాపాలపై ఇటీవల సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు.

స్పెషల్ డ్రైవ్‌తో 370 వాహనాలు గుర్తింపు : ఎస్పీ

నాగర్‌కర్నూల్, జనవరి 3: గత మూడు రోజులుగా జిల్లాలోని ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 370 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పేర్కొన్నారు. కొత్త సంవత్సరం నుంచి ప్రతి పోలీస్‌స్టేషన్ పరి ధిలో నెంబర్‌ప్లేట్‌లేని వాహనాలు, సగం నెంబర్ ఉన్న వాహనాలు, సరైన నెంబర్ లేన టువంటి వాహనాలను గుర్తించి సీజ్ చేశామ న్నారు. సరైన నెంబర్‌ప్లేట్ ఉండి డాక్యు మెంట్స్ అన్నీఉంటేనే వాహనదారులు వాహ నాలతో బయటకు రావాలన్నారు.

ఎస్సీ గురుకులలో 5వతరగతికి దరఖాస్తులు

కల్వకుర్తి, జనవరి 3 : తెలంగాణ సాం ఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జయప్రకాశ్‌నగర్ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ దానం చెప్పారు. 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదివిన విద్యార్థులు జనవరి 6వ తేదీలోపు ఆన్ లైన్‌లో రూ.100 చెల్లించి నిర్ధేశిత వెబ్ సైట్ www.tswreis.ac.in లేదా tgcet.cgg.gov.inలో దరఖాస్తు చే సుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఆదివారం ఉద యం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తారని తెలిపారు.

ఆర్టీసీ డీఎంగా సుభాషిణి

కల్వకుర్తి రూరల్, జనవరి 3 : కల్వకుర్తి టీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్‌గా సుభాషిణి బుధవారం బాధ్యతలు చేపట్టారు. డీఎంగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాం త్ హుజూరాబాద్‌కు బదిలీకాగా ఆయ న స్థానంలో హయత్‌నగర్-2లో ఎంఎ ఫ్‌గా విధులు నిర్వహిస్తున్న సుభాషిణి పదోన్నతిపై కల్వకుర్తి డిపోకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు ఉద్యోగులు ఘ న స్వాగతం పలికారు. బాధ్యతలు చేప ట్టిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు డిపో ఉన్నతికి సహక రిస్తూ ప్రయాణికులకు మెరుగైన సేవ లందించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు ఉన్నారు